యువతిని మోసం చేసిన వ్యక్తికి 20 ఏండ్ల జైలు

కందుకూరు ,ఫిబ్రవరి 25 : యువతిని మోసం చేసిన వ్యక్తి కి 20 ఏండ్ల జైలు రూ.5 వేలు జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు కందుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పులిమామిడి గ్రామానికి చెందిన తిమ్మగాళ్ల శ్రీనాథ్ , అదే గ్రామానికి చెందిన యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడు. 2017లో అప్పటి సీఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసుకొని చార్జిషీట్‌ను కోర్టులో సమర్పించారు. కేసు విచారించిన జడ్జి శ్రీనాథ్‌కు జైలు శిక్ష జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. బాధితురాలికి తక్షణమే మూడు లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని సూచించారు

డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఈ నెల 28వ తేదీలోపు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో వచ్చే నెల 4వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఏప్రిల్ నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

లింగంపల్లి రైల్వేస్టేషన్ పరిశీలన

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మంగళవారం సాయంత్రం లింగంపల్లి రైల్వే స్టేషన్‌ను సందర్శించారు సౌకర్యాలు, వసతులు, ప్రయాణికుల ఇబ్బందులు , ప్లాట్ ఫాంల వివరాలు, పార్కింగ్ సదుపాయాలను పరిశీలించారు. లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు జీఎం పేర్కొన్నారు.

జీఎంకు సమస్యలపై వినతి..

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు శేరిలింగంపల్లి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ వినతిపత్రం సమర్పించారు . రాజ్కోట్, హుస్సేన్ సాగర్ ఎక్స్‌ప్రెస్‌లను లింగంపల్లి లో ఆపాలని, వికారాబాద్ గుంటూరు మధ్య నడిచే పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ను తెనాలి వరకు పొడిగించాలని, లింగంపల్లి వైజాగ్ మధ్య నడిచే జన్మభూమిఎక్స్‌ప్రెస్ దుగ్గిరాల స్టేషన్ లో ఆపాలని, ఉదయం 10 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఎంఎంటీఎస్ రైళ్లను మళ్లీ పునరుద్ధరించాలని, లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో నాలుగవ ప్లాట్‌ఫాం వైపు వెళ్లే ప్రయాణికులకు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

10 కోట్లు మంజూరు చేయండి

జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 25: ఎల్బీనగర్ నియోజకవర్గం లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి రూ. 10 కోట్లు మంజూరు చేయాలని ఎల్‌బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. మంగళ వారం మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ అశోక్‌రెడ్డిని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా చింతలకుంట ఎల్‌పీటీ మార్కెట్ వెనుక నుంచి సరస్వతి నగర్ వరకు నూతన యూజీడీ పైప్ లైన్స్ వేయాలని కోరారు. అట్టి నూతన పైప్‌లైన్స్ వేయడం వల్ల చుట్టూ పక్కల కాలనీ వాసులకు మేలు చేకూరుతుందన్నారు. బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీ, సాహేబ్ నగర్ వీకర్ సెక్షన్ నందు దాదాపు 30 సంవత్సరాల క్రితం యూజీడీ పైప్ లైన్స్ వేయడం జరిగింద వాటి స్థానంలో నూతన పైప్‌లైన్స్ వేయాలని కోరారు. అలాగే సాహేబ్ నగర్ అజ్మయ్య గూడ నందు నూతన లైన్స్ వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రదానంగా ఇట్టి పనులు పూర్తి చేసి మిగతా పనులు దశల వారీగా పూర్తి చేయాలని కోరారు. దానికి మెట్రో వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పనులను త్వరలోనే ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, జక్కిడి రఘు వీర్ రెడ్డి పాల్గొన్నారు.

డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, సెంట్రింగ్ కాట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు గాలయ్య

డైరీ ఆవిష్కరణ..

ఎల్బీనగర్: ఎల్బీనగర్ నియోజకవర్గం సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సంఘం నూతన సంవత్సరం డైరీ ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళ వారం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు గాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపేట బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, నాగోల్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి , నాయకులు మల్లెపాక యాదగిరి, బాలాజీ గైక్వాడ్, జోగు కృష్ణ, కేంద్రీకృత కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు గాలయ్య, ఉపాధ్యక్షుడు పాషా, మున్నా, సలహాదారులు రాములు, కృష్ణుడు, , ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య , జాఫర్, నూర్, వెంకటేశ్, గణేశ్, అబ్బాస్ పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 25: విద్యతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.జ్ఞాన ప్రకాశ్ అన్నారు. మంగళవారం మూడవ ఇంటర్ కాలేజ్ క్రీడా సాహితి , సంస్కృతిక పోటీలు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి మనిషిలో పోటీతత్వం ఉన్నప్పుడే ఉత్తమ లక్ష్యాలకనుగుణంగా పనిచేయగలరన్నారు. ఒకేసారి సాధించకపోయినా ధృడ సంకల్పంతో కృషి చేస్తూనే ఉండాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లోనూ రాణించాలని.. అప్పుడే చురుకుగా, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇష్టమైన ఏదేని ఆటలో పాల్గొనాలన్నారు. గెలుపు, ఓటములు సహజమన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి నిని అభినందించారు. రిజిస్ట్రార్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడుతాయన్నారు. విద్యార్థులకు, సిబ్బందికి చదువు తో పాటు , శారీరక ధృడత్వం ఎంతో అవసరమన్నారు . తమ కు నచ్చిన క్రీడల్లో పాల్గొని క్రీడాస్ఫూర్తిని ఆస్వాదించాలని సూచించారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. డా.సతీశ్, డా.మాధురి, తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు. వర్సిటీ పరిధిలోని రాజేంద్రనగర్, మామునూర్, కోరుట్ల, కామారెడ్డి, పెబ్బేర్, కళాశాలలనుంచి 250 మంది విద్యార్థినీ విద్యార్థులు, బోధన సిబ్బం ది పాల్గొన్నారు.

క్రీడల అనంతరం వీసీ జ్ఞాన ప్రకాశ్‌తో విద్యార్థులు

రంజాన్ ఏర్పాట్లపై సమీక్ష

ఇమామ్‌లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

పహాడీ షరీఫ్,ఫిబ్రవరి 25 : రానున్న రంజాన్ పండుగ ఏర్పాట్లపై జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో మసీదుల వద్ద అభివృద్ధి పనులు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మసీద్ ఇమామ్ కలిసి మసీదుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, విద్యుదీకరణ ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఎలాంటి సహాయం కావాలన్న తోడ్పాటు అందించాలన్న తాను ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో కొనసాగుతున్న మసీద్ ఇ మామ్ లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మూసీలో దోమల నివారణకు చర్యలు

గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్ పేట, ఫిబ్రవరి 25: మూసారాంబాగ్ డివిజన్‌లోని మూసీ పరీవాహక ప్రాంతంలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం మూసీ పరీవాహక ప్రాంతంలో ఎంటమాలజీ విభాగం సిబ్బందితో కలిసి మూసీ రివర్ లో గుర్రపు డెక్క తొలగింపు, దోమల లార్వా నివారణకు ఆయిల్ బాల్స్ ను వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల్లో సంభవించిన మార్పుల మూలంగా దోమల బెడద ఎక్కువైందని తెలిపారు డివిజన్ పరిధిలోని మూసీ పరీవాహక ప్రాంతంలో దోమల నివారణ లార్వా నిర్మూలన గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను ప్రతిరోజు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దోమల నిర్మూలనకు ఎంటమాలజీ సిబ్బందితో ఫాగింగ్, మురికి నీటి కాలువలు, గుంతల్లో రసాయనాల పిచికారి, పారిశుధ్య సిబ్బందితో చెత్త తొలగింపు వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కాలనీల్లో అపరిశుభ్రతకు తావు లేకుండా చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నట్లు వెల్లడగించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం సూపర్ వైజర్ గుండప్ప, సిబ్బంది సురేశ్, వినయ్, దిలీప్, రాజు, నాగరాజు, సత్యనారాయణ, ప్రదీప్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

ఫేర్వెల్ డే వేడుకల్లో పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్, కార్యదర్శి సుభాశ్‌గౌడ్

మలక్ పేట, ఫిబ్రవరి 25: పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీవాణి విద్యాసంస్థల కరస్పాండెంట్, కార్యదర్శి సుభాశ్ గౌడ్ సూచించారు. విద్యతోనే వికాసం సాధ్యమని, వికాసం ఉద్యో గ భవిష్యత్తును ప్రసాదిస్తుందని అ న్నారు. పాతమలక్ పేట డివిజన్ లోని సిమ్లా గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించిన శ్రీవాణి మహిళా డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డేకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కేవలం విద్యకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్నా ఆయా రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్య, క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆయన బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. శ్రీవాణి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విమలారెడ్డి, అధ్యాపకులు శ్రావణి, అనుప్రియ, సీతా మహాలక్ష్మి, బిం దు, శ్రీలక్ష్మి, శాంతి వర్మ, సవితా ఠాగూర్, తిరుమల్ గౌడ్, రమేశ్‌గౌడ్, కార్తీక్ లాల్, జాన్, ఖాన్, రాములు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

ట్రాన్స్‌జెండర్లలో మార్పు రావాలి

మాట్లాడుతున్న ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 25: ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవప్రదంగా ఉండటానికి ప్రయత్నం చేయాలని ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ సూచించారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ లో సంకల్ప సెంటర్ ను ప్రజ్వల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్, ఆధార్ అప్‌డేట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లలో మార్పు రావాలని అన్నారు. భిక్షాటన చేయకుండా ఏదో ఒక పని చేసుకొని జీవించాలని సూచించారు. డబ్బులు వసూలు చేయడం, చైన్లు లాక్కోవడం వంటి సంఘటనలకు పాల్పడకూడదన్నారు. శాంతి భద్రతల సమస్యను సృష్టించవద్దని తెలిపారు. గృహప్రవేశాల దగ్గరికి పోయి వివాదస్పదం చేయకూడదన్నారు. షాపింగ్‌ఓపెనింగ్‌లలో బెదిరించడం వంటి వాటిని చేయకూడదన్నారు. ప్రభుత్వం ట్రాన్స్ జెండర్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఇప్పటికే ట్రాఫిక్‌లో ట్రాన్స్ జెండర్లను నియమించామని, 41 మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. 56 మందికి ఆధార్ కార్డులు ఇచ్చామన్నారు. 30 మందికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కల్పించడం జరిగిందన్నారు. మీర్ పేట్ లో ఉన్న సంకల్ప సెంటర్‌కు 300 మంది ట్రాన్స్ జెండర్లు వచ్చారన్నారు. రాత్రి సమయంలో రోడ్లపై నిలబడి ప్రజలను ఇబ్బంది పెట్టకుండా ఉండాలన్నారు. ప్రజలలో ట్రాన్స్ జెండర్ అంటే గౌరవం ఉండాలన్నారు. ట్రాన్స్ జెండర్ గౌరవంగా బతకడానికి పోలీస్ శాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. స్కిల్స్ ఉన్నవారికి వారి అభిరుచిలకనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి పోలీస్ శాఖ ముందుంటుందన్నారు. ట్రాన్స్ జెండర్లో మార్పు రావాలన్నారు. ప్రభుత్వం ఉపాధి కల్పించడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ట్రాన్స్ జెండర్ అంటే ప్రజలలో ఉన్న వ్యతిరేకతను పోగొట్టుకోవాలంటే మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కాశిరెడ్డి, సీఐ నాగరాజు, ప్రజ్వల ఫౌండేషన్ సునీత కృష్ణ ఉన్నారు

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

మణికొండ, ఫిబ్రవరి 25: అభివృద్ధి ప నుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటి ం చి.. సకాలంలో పూర్తి చేయాలని మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ న రేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీలోని భాగ్యలక్ష్మి కాలనీలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ డీఈ శివసాయితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. సీసీ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారుల ను కోరారు. వేసవికాలం ముంచుకొస్తు న్న తరుణంలో తాగునీటి విషయంలో అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నా యుడు, మాజీ ఎంపీటీసీ రాఘవరెడ్డి, నాయకులు రవి కాంత్‌రెడ్డి, భాగ్యలక్ష్మి కాలనీవాసులు పాల్గొన్నారు.

వెటర్నరీ వీసీ జ్ఞాన ప్రకాశ్‌కు శుభాకాంక్షలు

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 25 : పీవీ నర్సింహరావు వెటర్నరీ యూనివర్సిటీ ఉపకులపతిగా నియమితులైన జ్ఞాన ప్రకాశ్ కు ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి, రాష్ట్ర నాయకులు రమేశ్, దశరథం, సంతోశ్, సందీప్, మహేశ్, రవీందర్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం బీసీలకు తగు న్యాయం చేయాలని కోరారు. అనం తరం నాన్‌టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండీ శర్ఫొద్దీన్ ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ ఉద్యోగులు బొకేలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ..ఉద్యోగుల సమష్టి కృషితోనే వర్సిటీ అభివృద్ధికి కృషి సాధ్యమవుతుందన్నారు. వర్సిటీలోని ఉద్యోగుల నియమాకాలు, కనీస సౌకర్యాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు

విద్యతో పాటు విలువలు నేర్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్, ఫిబ్రవరి 25: విద్యతోపాటు విద్యార్థులకు విలువలు నేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారులు ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ అజామోహినుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు బాపురెడ్డి, మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, ఫిబ్రవరి 25: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అన్నారు .నాచారం ఓల్డ్ విలేజ్‌లో మిగిలిన సిమెంటు రోడ్లు పనులను త్వరగా పూర్తి చేయాలని నాచారం ఓల్డ్ విలేజ్‌వాసులు మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి , లాలయ్య , కృష్ణ గౌడ్ , భరత్, ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్ ,విట్టల్ యాదవ్, లడ్డు , శివరాం, హరి ప్రసాద్ , ఈశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

మహాశివరాత్రి మహోత్సవ పూజల్లో రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్, తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 25: అత్తాపూర్ డివిజన్, రాంబాగ్‌లోని చిన్న అనంతగిరి శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. హైదర్‌గూడ శ్రీ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ఉదయం దేవాలయంలో సుప్రభాత సేవ, గణపతి, అమ్మవారికి, స్వామివారికి అభిషేకాలు, గణపతి హోమం, శ్రీ ఉమామహేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన, నవగ్రహ విశేష పూజలు, గీతా పారాయణం, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మహోత్సవాలకు రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ శ్రీనివాస్, తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో సమాజం అధ్యక్షుడు మోండ్ర నర్సింహా, ఉపాధ్యక్షులు సనివెళ్లి కృష్ణ, నారగూడెం మల్లారెడ్డి, మద్దూరి బాలసుబ్రహ్మణ్యం, రావుల జగన్, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఏర్పాట్లు

మణికొండ: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేపట్టారు. బుధవా రం ఉదయం నుంచి రాత్రి వరకు దాదా పు పదివేల మందికిపైగా భక్తులు హాజరై స్వామివారి కల్యాణంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి యాలాల నరేశ్, కోశాధికారి రాఘవరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు సురేందర్ రెడ్డి, రవి, కాంత్‌రెడ్డి, మల్లికార్జున శర్మ పాల్గొన్నారు.

పరిస్థితులకు అనుగుణంగా మార్పుండాలి

- విధానాలు అమలు పర్చుకునేలా విద్యావ్యవస్థ ఉండాలి..
- ఆహార నాణ్యతకు మరింత ప్రాముఖ్యత ఇవ్వాలి..
- వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ జానయ్య

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జానయ్య

వ్యవసాయ యూనివర్సిటీ, ఫిబ్రవరి 25: సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, మన మార్పు ఉండాలని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. జానయ్య అన్నారు. మంగళవారం వర్సిటీ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్ , పోస్టుగ్రాడ్యుయేట్ రీసెర్చ్ సెంటర్ 21 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 'మానవుని మానసిక , పోషకాహార నాణ్యతలు, వ్యక్తిత్వ వికాసం పై ఉండే ప్రభావం' అనే అంశంపై మాట్లాడారు . సామాజిక , ఆర్థిక పరిస్థితులు, పట్టణీకరణ , వాతావరణ మార్పులు, కుటుంబ వ్యక్తిగత పరిస్థితుల వల్ల అనేక కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని అన్నారు. విధానాలు అమలు పర్చుకునేలా విద్యావ్యవస్థ ఉండాలని అన్నారు. ఏ వృత్తిలో ఉన్నా నిత్యం నేర్చుకునే అలవాటు ఉండాలన్నారు. తొలిసారిగా సెంటర్ ఫర్ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. మనిషి తమ బాధ్యతలు నిర్వర్తించుకుంటనే అవకాశాలు మరిన్నీ వస్తాయని అన్నారు. మన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కుప్పకూలడం వల్ల కూడా అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. నేటి ఆధునిక సమాజంలో విదిధ రకాల మా నసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారని, వ్యక్తిగత వి కాసాన్ని , మానసిక స్థైర్యాన్ని పెంపొందించేవిధంగా ప్రాథమిక విద్యనుంచే నేర్పాలని అన్నారు. దేశంలో ఆహార నాణ్యతకు మరింత ప్రాముఖ్యత ఇవ్వాల్సి అవసరం ఉందన్నారు . టెక్నాలజీ అధికంగా వాడడం వల్ల వాటి చెడునే ఎక్కువగా ఆకర్షిస్తున్నారని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, డా. జి. పద్మజా అన్నారు . మనుష్యుల జీవిత కాలం పెరుగుతున్నా , నాణ్యత లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కమ్యూనిటీ ఫ్యాకల్టీ డీన్ విజయ లక్ష్మి, డా. శ్రీదేవి, డా. సుప్రజ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that the property being Independent house consisting of 1 storied building, admeasuring 261 Sq.yards, on Plot No. 62, Survey No. 75&61, New Maruthi Nagar Colony, Kothapet Village, Uppal Mandal, Hyderabad, Telangana belongs to Late Mrs. K.Durga Rani having acquired through registered Gift Deed No. 5708/2000, she expired on 13/08/2022. That Mr. K.Sai Kiran, S/o. Late Mrs. K.Durga Rani being only successor, succeeded to the above property. Mr. K.Sai Kiran intending to obtain loan from Axis Finance Ltd. on the above said property.

Therefore, any person having any claim, title, interest in respect to the schedule property or part in any manner whatsoever is hereby called upon to contact below mentioned with the relevant documents within 7 days of publication of this notice, failing which the claim of such person will be deemed to have been waived or abandoned and our client will proceed to complete the loan transaction.

HARHS RAJ PUROHIT, Advocate
Off at: 3-4512/16, SST Residency, Barkatpura, Hyderbad-500 027, T.S.,
Ph.No: 7702511704.